# బుశ్శెడ

ఈదుల్ల తోటలో

దుప్కీపున్నమినాడు

ఆమె బుశ్శెడేసుకుందిరా

చెన్నంగి పువ్వని

నీతో

కత జరిగిందని

కల తెలిసిందని

రాగినీ రాత్రుల జుగల్ దేహాన

ఆమె బుశ్శెడేసుకుందని

కలవడమొక ప్రాకృతిక దుఃఖ రహస్యమని

విడిపోవడమూ అంతేనని చెప్పినవురా తాత

నిజమేనా

నిన్నాక్రమించిందా వాంఛ

★

ఆమె గురించీ

ఆమె బుశ్శెడ గురించీ

కవితలల్లీ, పదమై చితికీ

నెత్తురొగ్గిందట నీ జలపాత జాగారం

రోహిణిలా పగిలిందట గుండె

నిజమేనా నాయ్నా

సత్తెమేనా జ్వరాపాతమయిన కోర్కె

నేనూ జూశిన

బుశ్శైదతో ఆమెను

కాంతి లోపలి కాంతిలాంటి

అనావీలర్ ఆత్మలాంటి

కత్తిపూసిన నడుము చూపు

కంపించిందిరా పొత్తికడుపు

సర్రున తిరిగింది

రక్తం చక్రం

సత్తెంగా తన చూపు

వాల్కెనో పరుపు

★

మనకంతా తెలుసు

కాలుతుంది పిక్కల్లో ముల్లు జరిగినట్టు

చర్మం కింద తిరుగుతుంది

చర్మమేరా వెలుగు

నెన్నలుపు చర్మమేరా లోవెలుగంటూ

★

పెద్నాయనలారా! ఇప్పటికీ ఆమె

బుశ్శైదేసుకుంటుంది

సీమసింతకాయ నవ్వినట్టు

నల్లతుమ్మ పువ్వు పసుపై రాలినట్టు

తన కడియాల దరువులో కాలమంతా పొగిలినట్టు

అమాస కొండ వెనుక రాత్రంతా చిత్తగిల్లినట్టు...

★

ఆమె బుశ్శెదేసుకుంది

★

ఏమని జెప్పాలె

ఆమే

ఆమె బుశ్శెద

నా పర్యావరణం

సిద్ధార్థ

('బొమ్మలబాయి' – 15.11.1999)